# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202


తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 80 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం11 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 80 11-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




ఢిల్లీ విమానాశ్రయంలో 138 విమానాల రద్దు 2లో



## పాక్ కాల్పుల్లో మరో యువ జవాన్

# వీరమరణం



జమ్మూ కాశ్మీర్ : పాకిస్థాన్ సైన్యం జరిగిన కాల్పుల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీనాయక్ అమరుడయ్యారు. ఇప్పుడు మరో యువ జవాన్ కూడా వీరమరణం పొందారు. జమ్మూలో పాక్ కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29) వీరమరణం పొందారు. సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర %-% తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్. సచిన్ మరణవార్త తెలుసుకున్న అతడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# భద్రతపై సమీక్ష...

### త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ
### త్రివిధ దళాధిపతులు, సీడీఎస్, రక్షణ మంత్రితో ప్రధాని నివాసంలో సమావేశం
### గంటల ముందే ప్రధానితో అజిత్ దోవల్ భేటీ
### ప్రధానితో వరుసగా భేటీ అవుతున్న దోవల్

న్యూఢిల్లీ మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం ఇరు దేశాల మధ్య వాతావరణం వేడెక్కింది. దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు భారత సైన్యం ప్రకటించింది. ఆ తర్వాత పాకిస్థాన్ వైపు నుంచి వస్తున్న డ్రోన్ దాడిని భారత్ దీటుగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ తన నివాసంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో సమావేశమయ్యారు. దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి కొన్ని గంటల ముందే, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో దోవల్ తరచుగా ప్రధానమంత్రితో చర్చలు జరుపుతున్నారు.

## పాక్ వైమానిక స్థావరాలపై

# బాంబుల వర్షం..

ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ను భారత్ ముప్పేట దాడి చేస్తోంది. డ్రోన్‌లతో దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్‌కు ఇండియన్ ఆర్మీ గట్టిగా బుద్ధి చెబుతోంది. ఎల్‌ఓసీ వెంబడి 26 ప్రాంతాల్లో పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి యత్నించింది. అయితే భారత్ ఈ దాడులను దీటుగా తిప్పికొట్టింది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ను భారత్ ముప్పేట దాడి చేస్తోంది. డ్రోన్‌లతో దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్‌కు ఇండియన్ ఆర్మీ గట్టిగా బుద్ధి చెబుతోంది. ఎల్‌ఓసీ వెంబడి 26 ప్రాంతాల్లో పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి యత్నించింది. అయితే భారత్ ఈ దాడులను దీటుగా తిప్పికొట్టింది. తాజాగా ప్రతీకార చర్యలకు దిగిన భారత్.. పాకిస్తాన్‌లోని సైనిక స్థావరాలు, విమానయాన స్థావరాలపై దాడులు చేసింది. సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లతో దాడులకు పాల్పడిన

- తరువాయి 2లో..



# పదవి ఉన్నంతకాలం..

# నా జీతం మీ జీవితం కోసం..

### మరోసారి తన గొప్ప మనసు చాటుకున్న పవన్ కల్యాణ్

అమరావతి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. తన వేతనం మొత్తాన్ని పిఠాపురం నియోజకవర్గ అనాథ పిల్లల సంక్షేమానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో 42 మంది అనాథ పిల్లలకు నెలకు రూ.5000 చొప్పున తన వేతనం నుండి అందిస్తానని ప్రకటించారు. మిగిలిన జీతం కూడా వారి బాగోగుల కోసమే ఖర్చు పెడతానని పవన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాలం ప్రతి నెల ఒకటో తేదీన 42 మందికి రూ.5000 చొప్పున అందిస్తానని హామీ ఇచ్చారు.

- తరువాయి 2లో..



## ఆర్మీకి విరాళాల వెల్లువ..

## నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్



అమరావతి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

యుద్ధంలో ప్రాణాలకు తెగించి మరీ పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. తమ వంతు సాయంగా జాతీయ రక్షణ నిధికి విరాళాలు అందజేస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తున్నాయి. సైనికులకు తమ వంతు సహాయం అందించేందుకు

- తరువాయి 2లో..

## నీ అబద్ధం తాత్కాలికం..

# మా నిజం శాశ్వతం



- జగన్ కు తలంటిన నారా లోకేష్
- ప్రజల కోసం నా స్వంత నిధులు వెచ్చించా..
- అందుకే కుట్టుమిషన్ లకు పసుపు రంగు వేశా
- మీలా ప్రభుత్వ సొమ్ముతో మీ పార్టీ రంగు వేయలేదు
- మీలా పార్టీ రంగుల యావ మాకు లేదు
- జగన్ కు కౌంటర్ ఇచ్చిన నారా లోకేష్

అమరావతి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే

- తరువాయి 2లో..

## మురళీనాయక్‌కు

# నేడు అంత్యక్రియలు ..

### హాజరుకానున్న పవన్, లోకేష్

అమరావతి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వెలగపూడి %-% పాక్ సైన్యంతో విరోచితంగా పోరాడి అమరుడైన మురళీ నాయక్ బౌతికకాయానికి రేపు అతడి స్వగ్రామమైన సత్యసాయి జిల్లా కళ్లితండా లో అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు..ఈ అంతిమయాత్రలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు..కాగా, మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ లలిత భాయ్ కూటమి

- తరువాయి 2లో..



# సంపాదకీయం

## ఈ ఉద్రిక్తతలు తగ్గే మార్గం

పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపైనే కాకుండా, 1971 తర్వాత మొదటిసారిగా పాకిస్తాన్ పై, అది కూడాపంజాబ్ నడిబొడ్డున ఉన్న ఉగ్రవాద శిబిరాలపై భారతదేశం దాడులు ప్రారంభించడంతో ఇప్పుడు యుద్ధ ఢంకా గట్టిగా మోగుతోంది. ముఖ్యంగా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ ఒక సైనిక విన్యాస క్రమంలో యుద్ధట్యాంక్ పైకి ఎక్కి, తమపై ఏదైనా భారతీయ 'సైనిక దురదృష్టకర ఘటన' జరిగితే, 'తక్షణ స్పందన'తో దాన్ని ఎదుర్కొంటామని ప్రకటించారు. కానీ భారత్ ప్రతిదాడి చేశాక పాక్ ఆర్మీ చీఫ్ ప్రతిష్ఠ దెబ్బతింది.

అసీమ్ మునీర్ అన్నట్లుగా, భారత ప్రతి దాడి నిజంగా 'సైనిక దురదృష్టకర ఘటనా'? ఏ రకంగా చూసినా, అది నిజం కాదు. ఇది చాలా కచ్చితమైన ఉగ్రవాద నిరోధక దాడి. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ, మన ప్రతిదాడి ఉద్రిక్తతలు పెంచేది కాదనీ, పాక్‌లోని ఏ సైనిక లక్ష్యాన్నీ 'ఆపరేషన్ సిందూర్' తాకలేదనీ తెలిపారు. సందేశం స్పష్టంగా ఉంది. పౌరులను, భారత సైన్యాన్ని తాకాలా వద్దా అనే విషయాన్ని పాకిస్తాన్ నిర్ణయించు కోవాల్సి ఉండింది. ఎందుకంటే, భారత్‌లో ఉగ్రవాద శిబిరాలు లేవు. అయినా సరే, పాక్ సైన్యం ఏకంగా భారతీయ నగరాలపై, జనావా సాలపై, విమానాశ్రయంపై నేరుగా దాడికి దిగింది. తర్వాత ఏం జరుగుతున్నదో మనం చూస్తున్నాం.

**జనరల్ మునీర్ దూకుడు**

పాక్ సైనిక దాడులకు ఒక రోజు ముందే భారత హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దేశంలోని 244 జిల్లాల్లో పౌర రక్షణ కసరత్తులకు ఆదేశించింది. భారతదేశం పూర్తి యుద్ధానికి సిద్ధమ వుతోందని ఇది సూచిస్తుంది. అయితే, ఇది నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ) లేదా నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎన్ఎస్ఎస్) వంటి స్వచ్ఛంద సంస్థలను మాత్రమే సమీకరించే రక్షణాత్మక చర్య. జాగ్రత్తగా చేపట్టిన ఈ ప్రయత్నాలన్నింటికీ భిన్నంగా, పాకిస్తాన్ చేపట్టిన సైనిక దాడి ఆ దేశానికి ఏ ప్రయోజనమూ కలిగించలేదు.

జనరల్ మునీర్ దూకుడు మీద ఎటువంటి సందేహం లేదు. ఉద్దేశపూర్వకంగా మతతత్వ రంగు పులుముతూ, పహల్‌గామ్ ఉగ్రవాద దాడికిముందు ఇస్లామాబాద్‌లో ఏప్రిల్ 18న జరిగిన ఒక కార్యక్రమంలో 'రెండు దేశాల సిద్ధాంతం'పై ఆయన చేసిన ఆవేశపూరిత ప్రసంగం భారతదేశాన్ని రెచ్చగొట్టింది. ఉగ్రదాడిపై గట్టి చర్యకు దిగాలనే దృఢ సంకల్పాన్ని భారత్‌కు కలిగించింది.

మునీర్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని స్పష్టంగా తెలుస్తోంది. పాకిస్తాన్ లో ఉగ్రవాద కార్యకలాపాలు దాదాపు 66 శాతం పెరిగి, తొమ్మిదేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఎంతోమంది అనుచరు లున్న మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ను, ఆ పార్టీ నేతలను పాక్ సైనిక వ్యవస్థ జైలులో పెట్టించింది. మాజీ ఐఎస్ఐ చీఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఫైజ్ హమీద్‌నూ, తన సొంత ప్రజలపై కాల్పులు జరప డానికి నిరాకరించిన మరో జనరల్‌తో సహా మరి కొందరు సీనియర్ అధికారులనూ జైల్లో పెట్టింది. మునీర్ తన ప్రతిష్ఠను తానే చెరుపుకున్నారు.

ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు, ఐఎస్ఐ డీజీగా ఉన్న తనను అమర్యాదగా బయటకు నెట్టివేయడం తనకు జరిగిన ఘోరావమానంగా మునీర్ భావించారు. దాంతో సరైన అవకాశం కోసం చాలా కాలం వేచి ఉండి చివరకు కొరడాను ఉపయోగించారు. బాలాకోట్ సర్జికల్ దాడులు జరిగినప్పుడు పాక్ స్పందన సంయమనంతో ఉండింది. అప్పుడు పాక్ ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ బాజ్వా పూర్తి భిన్నమైన మనిషి. ఆయన ఇండియాతో వాణిజ్యసంబంధాలను కోరుకున్నారు. కానీ ఇప్పుడు భారత్– పాక్ ఘర్షణ భిన్న స్థాయికి చేరుకుంది.

**పట్టించుకునే స్థితిలో లేని ప్రపంచం**

విస్తృత ప్రాంతీయ సంఘర్షణను రెచ్చగొట్టవద్దని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారతదేశానికి సలహా ఇచ్చారు. అలా రెచ్చగొట్టిన పక్షంలో చైనా జోక్యం చేసుకోవచ్చునే హెచ్చరిక దీంట్లో ఉండవచ్చు లేదా ఈ ప్రకటనకు పెద్దగా అర్థం ఏమీ ఉండకపోవచ్చు.

కానీ, అగ్రశ్రేణి దేశాల నాయకత్వంలో ఉన్న గందరగోళం కనివిని ఎరుగనిది. తూర్పున, మాస్కో మరింత దారుణమైన ఇబ్బందుల్లో ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు మద్దతు ఇచ్చిన తర్వాత, తన వైఖరిని కాస్త సవరించి మధ్యవర్తిత్వం అందించడానికి ప్రయత్నించారు. ఇది ఢిల్లీకి ఏమాత్రం నచ్చదని క్రెమ్లిన్ కు తెలుసు. కానీ క్షిపణుల భారీ సమూహాన్ని మనకు రష్యా పంపడం ప్రోత్సాహకరంగా ఉంది. అయితే రష్యన్ సైనిక భుజం ఇప్పుడుఅందుబాటులో లేదు.

ఆర్థిక మాంద్యం, తీవ్రమైన అంతర్గతఇబ్బందులతో పోరాడుతున్న యూరోపియన్ యూనియన్ సంయ మనం వహించాలని ప్రకటించింది. ఇజ్రాయెల్, భారతదేశం పట్ల క్రియాశీలంగా, బలంగా సానుభూతి చూపుతున్నప్పటికీ, గాజాలో గందరగోళాన్ని చూస్తే ఇజ్రాయెల్ ఇక్కడ నిర్వహించే పాత్రచాలా తక్కువేనని చెప్పాలి. మొత్తం మీద, ప్రపంచం ఈ యుద్ధాన్ని పట్టించుకునే స్థితిలో లేదు.

ఇప్పుడు ఇరు దేశాల సైనిక ఘర్షణను తగ్గించడానికి చైనా ప్రభుత్వం గనక పూనుకుంటే అదొక పరిహాసం అవుతుంది. పాకిస్తాన్‌లో చైనా ప్రాబల్యం నిస్సందేహంగా ఉందనేది జగమెరిగిన సత్యం. మరోవైపున చైనానే పాకిస్తాన్ యుద్ధానికి నిధులుసమకూర్చే అవకాశం ఉంది. దేశాలు చాలా అరుదుగా హేతుబద్ధంగా వ్యవహరిస్తాయి. అలా సమకూర్చిన నిధులు వేరే విధంగా మళ్లే అవకాశం ఉంది. ఇది ప్రమాదకరమని ఢిల్లీకి పూర్తిగా తెలుసు.

**ఇరు దేశాలు ఏం చేయొచ్చు?**

అయితే, ఇప్పుడు కూడా ఆశ ఉంది. అంగీకరించని నిజం ఏమిటంటే%–% భారతదేశం, పాకిస్తాన్ తమ సైనిక చర్యల విషయంలో అనేక పాశ్చాత్య దేశాల కంటే గతంలో చాలా పరిణతితో వ్యవహరించాయి. గత మూడు యుద్ధాలలోనూ ఏవీ పౌర లక్ష్యాలపై పెద్ద ఎత్తున బాంబు దాడి చేయలేదు. భారతదేశ క్షిపణి పాకిస్తాన్ ను తాకినప్పుడు, సైన్యం ప్రతిస్పందన సాపేక్షంగా తేలికగా ఉంది. ప్రస్తుతానికి, రెండు వైపులా సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ మాట్లాడుతున్నారు. అది ఒక ఆశాజనకమైన సంకేతం. ఐఎస్ఐ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ అసీమ్ మాలిక్‌ను పాకిస్తాన్ జాతీయ భద్రతా సలహాదారుగా నియ మించడం కూడా అంతే. రెండు దేశాల నిఘా సంస్థల అధిపతులు మాట్లాడుకోవాలని నిర్ణయించుకుంటే, అది పెద్ద విషయమే.

ఉపఖండం నుండి ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి రెండు దేశాలు ఉమ్మడి చొరవను ప్రకటించవచ్చు. పాకిస్తాన్ ప్రపంచంలోనే అత్యంత దారుణమైన ఉగ్రవాద ప్రేరేపక దేశం అనే ఆరోపణనుపదే పదే ఎదుర్కొంటున్నందున ఇదేమీ అంత అసాధ్యమైనది కాదు. ఇరుదేశాల మధ్య వాణిజ్య బంధాలు ప్రస్తుత పరిస్థితుల్లో సాగేలా లేవు. కాబట్టి, పాత్రధారులు, సూత్రధారులతో సహా ఉగ్ర వాదానికి సంబంధించిన ప్రతిదానినీ దెబ్బతీయడమే ఏకైక ఎంపిక. ఇది ప్రమాదకరం. మొత్తంగా చివరి పాఠం మాత్రం ఇదీ: మీ సొంత యుద్ధాలను మీరే చేసుకోవాలి. 'ఆపరేషన్ సిందూర్' ఇప్పుడే దాన్నే తెలియజెప్పింది.

# ఢిల్లీ విమానాశ్రయంలో 138 విమానాల రద్దు

**భారత్-పాకిస్థాన్ మధ్య అంతకంతకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు**

**ముందు జాగ్రత్త చర్యగా విమానాలను రద్దు చేసిన అధికారులు**

**సరిహద్దుల్లో కొనసాగుతున్న పాక్ కవ్వింపు చర్యలు**



భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయం 138 విమానాలను రద్దు చేసింది. ఎయిర్‌పోర్టు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను పేల్చివేసింది. దీంతో ప్రతీకారంతో రగిలిపోతున్న పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాలపై డ్రోన్ల దాడికి తెగబడుతోంది. గురువారం రాత్రి పాకిస్థాన్ సుమారు 300 నుంచి 400 టర్కీ తయారీ డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. శుక్రవారం నాడు పాకిస్థాన్, భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పలు క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. జమ్మూలోని ఆర్ఎస్ పురా, అర్నియా, సాంబా, హీరానగర్‌తో పాటు రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు, ముఖ్యంగా ఎస్–400 క్షిపణి వ్యవస్థ, ఈ దాడులను సమర్థవంతంగా అడ్డుకుని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించాయి. మరోవైపు, పాక్ దాడులకు ప్రతిగా భారత సాయుధ బలగాలు పాకిస్థాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి ప్రతీకార దాడులు నిర్వహించాయి. లాహోర్‌లోని పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలు, వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగినట్లు సమాచారం.

# పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది: భారత్

ఢిల్లీ : సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. భారత్–పాక్ సరిహద్దుల్లో ఘర్షణలపై విదేశాంగశాఖ, మిలిటరీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ, సైన్యానికి చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ, వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ పాల్గొన్నారు.



తొలుత కర్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ "పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాడి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. అయితే వాటిని భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భఠిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది"

"దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం"

"పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్య" అని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.

విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. 'శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు ఆదంపుర్‌లోని ఎస్–400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తోంద"న్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

## పాక్ వైమానిక స్థావరాలపై బాంబుల వర్షం..

కొడుతోంది. భారత్ సరిహద్దుల్లోని 26 ప్రదేశాలపై డ్రోన్లు, శతఘ్నులతో పాకిస్తాన్ దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. దీన్ని సీరియస్‌గా తీసుకున్న భారత్.. పాక్‌కు సరైన రీతిలో బుద్ధి చెబుతోంది. తాజాగా పాకిస్తాన్‌లోని సుక్కూర్, చునియాలోని సైనిక స్థావరాలు , పస్రూర్‌లోని రాడార్ సైట్, సియాల్‌కోట్ విమానాశ్రయాలు లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. పాకిస్థాన్‌కు చెందిన మూడు ప్రధాన వైమానిక స్థావరాలపై మిసైళ్ల వర్షం కురిపించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరిఫ్ చౌదురి ధ్రువీకరించారు. పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగానే భారత వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. శుక్రవారం రాత్రి పాక్ చేసిన దాడుల గురించి వివరించేందుకు భారత విదేశాంగశాఖ శనివారం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషీ వివరాలను వెల్లడించారు. పాకిస్తాన్ దాడులపై వ్యూహాత్మకంగా ప్రతీకారం తీసుకున్నామని తెలిపారు. పాకిస్తాన్‌కు చెందిన టెక్నికల్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లు, ఆయుధ గోదాములను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు పేర్కొన్నారు.

## పదవి ఉన్నంతకాలం.. నా జీతం వీ జీవితం కోసం..

శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 32 మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందించారు. మిగతా పది మందికి డబ్బులు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ%ెూ% 'పిఠాపురం నియోజకవర్గ ప్రజలు నమ్మకంతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన వేతనాన్ని అక్కడే వినియోగించాలనుకున్నా. నియోజకవర్గం పరిధిలో తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డల భవిష్యత్తు కోసం ఇస్తా. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాలం నా జీతం మొత్తాన్ని అనాథ పిల్లల సంక్షేమానికి వినియోగిస్తా' అని చెప్పారు.

## ఆర్మీకి విరాళాల వెల్లువ.. నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్

తెలుగు రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు తమ నెల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు (%ూూా రాజూముునివతీ-ూాఎముఅయుజూఫ్‌తీబఎబ%) తన నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న జవాన్లకు తన వంతు సంఘీభావంగా, సైనికులకు బాసటగా తన నెల జీతం రూ.2,17,000/ జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దేశ భద్రత కోసం సాయుధ దళాలు చేస్తున్న కృషి దేశ ప్రజలందరిలో జాతీయభావనను పెంపొందించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

జవాన్ల కోసం ప్రత్యేక పూజలు

మరోవైపు ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని.. ఇండియన్ ఆర్మీ క్షేమంగా ఉండాలంటూ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయాల్లో ఆర్మీ కోసం రాజకీయ నేతలు పూజలు చేస్తున్నారు. విశాఖలోని మురళినగర్‌లో ఉన్న వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రత్యేక పూజలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులకు శారీరక శక్తితో పాటు మనోధైర్యం ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. భారత్ ఉగ్రవాదులపై దాడులు చేస్తుంటే పాకిస్థాన్ మన దేశ పౌరులపై దాడులు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. ముష్కరులపై యుద్ధంలో భారత్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

భారత్ విశ్వగురువుగా మారాలి: పాకా సత్యనారాయణ

ప్రధాని మోదీకి, వారి మంత్రి వర్గానికి, సైన్యానికి ఖచ్చితమైన విజయం చేకూరాలని భీమవరం దేవాలయాల్లో పూజలు చేశామని ఎంపీ పాకా సత్యనారాయణ తెలిపారు. తీవ్రవాదాన్ని అణిచే ధర్మపోరాటంలో భారత్ తరుపున ప్రపంచం మద్దతు తెలుపుతుందన్నారు. ఆద్యాత్మిక శక్తి, దైవ బలం భారత్‌కు అందాలన్నారు. ముష్కరులు అంతా ఈ యుద్ధంలో నేలమట్టమై వారి స్థితి గతులు మారిపోవాలని తెలిపారు. ఈ ధర్మ యుద్ధంలో భారత్ విశ్వగురువుగా నిలబడాలని ఎంపీ పాకా సత్యనారాయణ ఆకాంక్షించారు. కడప జిల్లాలోని గండి ఆంజనేయస్వామి ఆలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీజేపీ నాయకులు, ప్రజలు పూజలు చేశారు. యుద్ధంలో ప్రాణాలు కోల్పో యిన వీరజవాన్ల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని పూజలు చేశారు. పాకిస్థాన్‌తో తలపడుతున్న జవాన్లకు శక్తినివ్వాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ప్రత్యేక పూజలు చేశారు. యుద్ధంలో పాల్గొనడానికి మాజీ సైనికుల అవసరం వస్తే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామని రిటైర్డ్ జవాన్లు తెలిపారు.

## నీ అబద్ధం తాత్కాలికం.. మా నిజం శాశ్వతం

పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రభుత్వ సొమ్ముతో కుట్టు మిషన్లు కొని వాటికి పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ జగన్ చేసిన వ్యాఖ్యలకు లోకేష్ ఘాటుగా స్పందించారు.

"జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేని కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరు వ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను.

కుల, మత అంతరాలు పాటించకుండా%ెూ% తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే%ెూ% శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ అన్నారు.

## మురళీనాయక్‌కు నేడు అంత్యక్రియలు ..

ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ కార్యాలయం నుండి సమాచారం అందజేశారు. కాగా మహరాష్ట్ర డిప్యూటీ సిఎం షిండే నేడు మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.. అలాగే వారి కుటుంబాన్ని ప్రభుత్వ తరుపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కాగా, మురళీ భౌతిక కాయం నేటి సాయంత్రం అతడి స్వగ్రామమైన కల్లితండాకు రానుంది.

#### పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను

# ధ్వంసం చేసిన భారత సైన్యం..

**సరిహద్దుల్లో పాక్ కవ్వింపులకు దీటుగా జవాబిచ్చిన ఆర్మీ**

**నియంత్రణ రేఖ వద్ద ఉగ్ర స్థావరాలు ధ్వంసం**

**పాక్ సైనిక మౌలిక వసతులపై భారత వైమానిక దాడులు**



నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి, అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వద్ద పాకిస్థాన్ పదేపదే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో, భారత సాయుధ దళాలు పాకిస్థాన్ సైనిక మౌలిక వసతులపై తీవ్రస్థాయిలో దాడులు చేసి గట్టి దెబ్బతీశాయి. జమ్మూకశ్మీర్ మరియు పంజాబ్‌లోని పలు నగరాలపై పాకిస్థాన్ రాత్రిపూట డ్రోన్ దాడులకు యత్నించిన నేపథ్యంలో భారత సైన్యం ఈ ప్రతీకార చర్యలు చేపట్టింది.
"మే 8, 9 తేదీలలో రాత్రిపూట జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని పలు నగరాలపై పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడేందుకు దుస్సాహసం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారత బలగాలు ఉగ్రవాద ప్రయోగ కేంద్రాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశాయి" అని భారత సైన్యం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది. నియంత్రణ రేఖకు సమీపంలో ఉన్న ఈ ఉగ్రవాద ప్రయోగ కేంద్రాలు గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు కేంద్రాలుగా పనిచేశాయని సైన్యం పేర్కొంది. దీనికి సంబంధించిన వీడియోను సైన్యం అప్ లోడ్ చేసింది.

# భారత్-పాక్ ఉద్రిక్తతలు...

**బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**కష్టమర్లకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆదేశం**

**సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకింగ్ ఉన్నతాధికారులతో సమావేశం**

**నిర్వహించిన కేంద్ర మంత్రి**



భారత్ - పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకింగ్ వ్యవస్థకు కీలక సూచనలు చేశారు. ఖాతాదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది కలగకుండా చూడాలని, నిరంతరాయంగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకులు, ఆర్బీఐ, ఎన్పీసీఐ, బీమా సంస్థల ఉన్నతాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాలతో పాటు డిజిటల్ విధానంలో బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉండేలా చూడాలని, యూపీఐ సేవలు సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, దేశ సరిహద్దు ప్రాంతాల్లోని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబాల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, ఈ విషయంలో భద్రతా ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

# పాక్‌పై భారత్ ప్రతీకార దాడులు..

## 4 వైమానిక స్థావరాలు, డ్రోన్ లాంచ్‌ప్యాడ్స్ ధ్వంసం!

- **సరిహద్దుల్లో 26 చోట్ల పాక్ డ్రోన్లు, శతఘ్నులతో దాడి**
- **ప్రతిగా పాక్‌లోని 4 కీలక వైమానిక స్థావరాలపై విరుచుకుపడిన భారత్**
- **దాడులను ధ్రువీకరించిన పాక్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్.**
- **రావల్పిండి, చక్వాల్, షోర్కోట్‌లలోని పాక్ ఎయిర్‌బేస్‌లలో పేలుళ్లు**
- **నేటి ఉదయం 10 గంటలకు భారత సైన్యం ప్రెస్‌మీట్**





భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పాకిస్థాన్ సైన్యం శుక్రవారం రాత్రి భారత భూభాగంలోని పలు ప్రాంతాలపై డ్రోన్లు, శతఘ్నులతో దాడులకు పాల్పడగా, భారత బలగాలు దీటుగా స్పందించాయి. పాకిస్థాన్‌లోని నాలుగు కీలక వైమానిక స్థావరాలతోపాటు డ్రోన్ లాంచ్‌ప్యాడ్స్‌పై భారత్ ప్రతిదాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ దాడుల ఘటనను పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారి ఒకరు ధ్రువీకరించారు. శుక్రవారం పగటిపూట కొంత ప్రశాంతంగా ఉన్న సరిహద్దు వాతావరణం చీకటి పడిన తర్వాత ఒక్కసారిగా వేడెక్కింది. పాకిస్థాన్ సైన్యం బారాముల్లా నుంచి భుజ్ వరకు సుమారు 26 ప్రదేశాలపై డ్రోన్లు, ఫిరంగులతో దాడులకు తెగబడింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయం, అవంతీపురాలోని వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని పాక్ ప్రయోగించిన డ్రోన్లను భారత సైన్యం సమర్థవంతంగా కూల్చివేసింది. పాకిస్థాన్ దుస్సాహసానికి ప్రతిగా భారత బలగాలు ఆ దేశంలోని మూడు ప్రధాన వైమానిక స్థావరాలపై విరుచుకుపడినట్లు సమాచారం. రావల్పిండి సమీపంలోని చక్లాలాలో ఉన్న నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురీద్ ఎయిర్‌బేస్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లోని రఫీకి వైమానిక స్థావరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు తెలుస్తోంది. తమ వైమానిక స్థావరాలపై దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ధ్రువీకరించారు. భారత్ దాడులకు సరైన రీతిలో ప్రతిస్పందిస్తామని పాక్ సైన్యం పేర్కొన్నట్లు సమాచారం. కాగా, పాకిస్థాన్ తమ దాడులకు 'ఆపరేషన్ బున్యాన్ ఉన్ మర్సూస్' (బలమైన పునాది) అని పేరు పెట్టింది.

అయితే, పాకిస్థాన్‌పై జరిగిన ఈ ప్రతిదాడుల గురించి భారత వాయుసేన గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. తాజా పరిణామాలపై నేటి (శనివారం) ఉదయం 10 గంటలకు భారత సైన్యం ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు సమాచారం. శనివారం తెల్లవారుజాము నుంచి పాకిస్థాన్ తిరిగి దాడులు కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పరిణామాలతో ఇరు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.



#### భారత్-పాక్ ఉద్రిక్తతలు..


## జీ7 దేశాల కీలక పిలుపు

**భారత్-పాక్ సంయమనం పాటించాలని విజ్ఞప్తి**

**సైనిక ఘర్షణ తగ్గించి చర్చలు జరపాలని సూచన**

**ఏప్రిల్ 22 పహల్గామ్ దాడికి ఖండన**

భారత్, పాకిస్థాన్‌లు అత్యంత సంయమనం పాటించాలని, తక్షణమే సైనిక ఘర్షణను తగ్గించుకుని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రపంచంలోని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఏడు దేశాల కూటమి (జీ7) పిలుపునిచ్చింది. అణుశక్తి కలిగిన ఈ రెండు పొరుగు దేశాల మధ్య సైనిక ఘర్షణ వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాశ్వత పరిష్కారానికి మా మద్దతు ఉంటుందని జీ7 దేశాలు స్పష్టం చేశాయి. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా విదేశాంగ మంత్రులతో పాటు యూరోపియన్ యూనియన్ ఉన్నత ప్రతినిధి ఈ మేరకు ఆదివారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. "ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత్, పాకిస్థాన్‌లు అత్యంత సంయమనం పాటించాలని కోరుతున్నాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సైనికపరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగితే అది ప్రాంతీయ స్థిరత్వానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని జీ7 విదేశాంగ మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరువైపులా ఉన్న పౌరుల భద్రత గురించి మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము" అని వారు తెలిపారు. "తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించాలని, శాంతియుత పరిష్కారం కోసం ఇరు దేశాలు ప్రత్యక్ష చర్చల్లో పాల్గొనాలని మేం పిలుపునిస్తున్నాం" అని వారు తమ ప్రకటనలో వివరించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దు వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) భద్రతను కట్టుదిట్టం చేసిన దృశ్యాలు ఉద్రిక్త పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జీ7 దేశాల ప్రకటన వెలువడింది.



# పాకిస్థాన్‌లో భూకంపం

**అర్ధరాత్రి దాటిన తర్వాత కంపించిన భూమి**

**రిక్టర్ స్కేలుపై 4.0గా నమోదైన తీవ్రత**

**వరుస భూకంపాలతో భయాందోళనలో జనం**

**ఇటీవలి కాలంలో ఇది నాలుగోసారి**

పాకిస్థాన్‌లో మరోసారి భూమి కంపించింది. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున 1:44 గంటలకు (శుక్రవారం అర్ధరాత్రి దాటాక) 4.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్ సీఎస్) వెల్లడించింది. ఈ భూకంప కేంద్రం భూమికి 10 కిలోమీటర్ల లోతులో, 29.67 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 66.10 డిగ్రీల తూర్పు రేఖాంశం వద్ద కేంద్రీకృతమైనట్లు తెలిపింది. ఈ భూకంపం వల్ల ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టం జరిగినట్లు ఇంతవరకు సమాచారం అందలేదని అధికారులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతాల్లో భూకంపాలు తరచుగా సంభవిస్తున్నాయి. సోమవారం కూడా పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 4.2 తీవ్రతతో భూమి కంపించింది. ఏప్రిల్ 30న 4.4 తీవ్రతతో, ఏప్రిల్ 12న 5.8 తీవ్రతతో కూడా భూకంపాలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఏప్రిల్ 12న వచ్చిన భూకంపం కూడా 10 కిలోమీటర్ల లోతులోనే సంభవించడంతో, ప్రకంపనలు కొనసాగే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

భారత, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల సంగమ స్థానంలో ఉండటం వల్ల పాకిస్థాన్ ప్రపంచంలోనే భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒకటిగా పరిగణిస్తున్నారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తునా?్వ, గిల్గిత్-బల్టిస్థాన్, పంజాబ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రావిన్సులు క్రియాశీల ఫాల్ట్ లైన్లకు సమీపంలో ఉండటంతో భూకంప ముప్పు ఇక్కడ ఎక్కువ అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# భారత్ - పాక్ యుద్ధం...


## ఆంధ్ర యూనివర్శిటీలో హాస్టళ్ల మూసివేత

- **ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న ఏయూ యాజమాన్యం**
- **ఈరోజు నుంచి హాస్టళ్లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ప్రకటన**
- **నీటి ఎద్దడి, మరమ్మతు పనులను కూడా కారణాలుగా చెప్పిన యాజమాన్యం**




భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈరోజు నుంచి వర్సిటీ పరిధిలోని అన్ని విద్యార్థి వసతి గృహాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున, ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పరీక్షలు ఇప్పటికే పూర్తయిన విద్యార్థులు తక్షణమే తమ వసతి గృహాలను ఖాళీ చేసి, వారి స్వస్థలాలకు సురక్షితంగా చేరుకోవాలని యూనివర్సిటీ యాజమాన్యం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల సంక్షేమం, భద్రత తమ ప్రథమ కర్తవ్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా భద్రతా కారణాలతో పాటు, వసతి గృహాల్లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్య, వార్షిక మరమ్మతు పనుల నిర్వహణ కూడా ఈ మూసివేతకు ఇతర కారణాలుగా ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ అధికారిక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో హాస్టళ్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టి, నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూడా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. పరిస్థితులు చక్కబడిన తర్వాత హాస్టళ్ల పునఃప్రారంభంపై తదుపరి ప్రకటన వెలువడుతుందని అధికారులు తెలిపారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి రూ.1,11,116 విరాళం.




**ఆత్రేయపురం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ పుణ్యక్షేత్రం, స్వయంభు, శాలగ్రామశిల అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసిన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం శేరిలింగంపల్లి వాస్తవ్యులు బల్లా వీరభద్రం సరిత దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామివారి అన్నదాన పథకానికి రూ.1,11,116.00 విరాళంగా సమర్పించారు. దాతకు శ్రీ స్వామి వారి చిత్రపటం, చరిత్ర పుస్తకం, శేషవస్త్రం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాదికారి భాగవతుల వెంకట రమణమూర్తి, ఆలయ అర్చకులు, వేద పండిట్, ఆలయ సిబ్బంది దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామదేవత ఆకులమ్మ జాతర మహెూత్సవ ఏర్పాట్లు పూర్తి.



**రావులపాలెం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండల కేంద్రం రావులపాలెం గ్రామం స్థానిక సంత మార్కెట్లో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ ఆకులమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం రాత్రి జాతర మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొలుగూరి మునిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలయ అర్చకులు మాగాపు బ్రహ్మేశ్వర శర్మ (సూరిబాబు) మాట్లాడుతూ ఆదివారం రాత్రి జరిగే ఆకులమ్మ తల్లి జాతర సందర్భంగా సాయంత్రం అమ్మవారికి చిన్నారులచే కాగడాలు వేయించడం వల్ల అమ్మవారి దయవల్ల చిన్నారులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉంటారని, అలాగే జాతర మహెూత్సవ నిర్వహించడం వల్ల గ్రామం, పరసర ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని తెలిపారు. సోమవారం ఉదయం అమ్మవారికి పసుపు కుంకాలు, చీర, చారెలు చలిమిడి పానకాలు, నైవేద్యాలు సమర్పించడం వల్ల అమ్మవారి కృప కటాక్షాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి వెంకటరెడ్డి, మండా కృష్ణారెడ్డి, వీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని పూజలు



**కొత్తపేట, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని భారతీయ సైనికులు, దేశ సరిహద్దు గ్రామాల ప్రజలు క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శనివారం కొత్తపేటలో బీజేపీ నాయకులు పూజలు నిర్వహించారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు కొత్తపేట మండల పార్టీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక బోడిపాలెం వంతెన వద్ద ఉన్న దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఖండవల్లి పాండురంగాచార్యులు దేశం కోసం పోరాడుతున్న సైనికులకు అమ్మవారు తోడుగా నిలిచి శక్తి సామర్థ్యాలను పెంపొందించాలని మన జవాన్లకు ప్రాణనష్టం కలగకుండా శత్రు దేశంపై భారత్ విజయం సాధించాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం, నాయకులు కోటిపల్లి దామోదర్, రుద్రరాజు ప్రసాదరాజ, పెన్నాడ నారాయణరావు, మద్దింశెట్టి శ్రీనివాసరావు, భమిడిపాటి లక్ష్మీనారాయణ, పాలాటి మాధవస్వామి, గొలకోటి వెంకటేశ్వరరావు, ఇళ్ల పల్లంశెట్టి.. బొర్రా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ముగిసిన వేసవి శిక్షణా తరగతులు







**రావులపాలెం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రావులపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత నెల 24వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం భాషా ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు నాగ కుమార్, శ్రీనివాసరాజు, కోర్సు డైరెక్టర్ కృష్ణారెడ్డి, కో ఆర్డినేటర్ ఏ. వేంకటేశ్వరరావు, ఆలమూరు మండల విద్యాశాఖాధికారి బి.అప్పాజీ, ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, ఎం. జానకీ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత్-పాక్ యుద్ధం.. పోలవరంలో మాక్ డ్రిల్

**పోలవరం, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**

సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందస్తు చర్యలుగా పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. విపత్కర పరిస్థితుల్లో గాయపడిన వారికి వేగంగా వైద్య సేవలు అందించాల్సిన అవసరంపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆరోగ్య కేంద్ర సూపరింటెండెంట్ పి. రాంబాబుదొర తెలిపారు. సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

## పట్టిసీమ సుదర్శన వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి



**పోలవరం, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**

పట్టిసీమ సుదర్శన వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి ఎక్కువయ్యింది. శనిత్రయోదశి సందర్భంగా పోలవరం, తాళ్ళపూడి, గోపాలపురం మండలాల నుండి మహిళా భక్తులు కాలినడకన ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి భూదేవి శ్రీదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9 శనివారాల భక్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ తెలిపారు. విష్ణు సహస్రనామార్చన, తులసీ దళ పూజ, పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి వాహనాలైన గరుడుడు, హనుమంతుడి విగ్రహాలకు, కృష్ణుడి విగ్రహాలకు, గోమాతలకు విశేష పూజలు చేశారు. ఆలయ నిర్వాహక మహిళలు పులిహోర, పరమాన్నం ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అర్చకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిహద్దుల్లో సైన్యానికి మనోధైర్యం కండబలం గుండెబలం కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్యం కోసం బీజేపీ నాయకుల పూజలుపట్టిసీమ శ్రీదేవి భూదేవి సమేత సుదర్శన వేంకటేశ్వరస్వామికి సరిహద్దుల్లో సైనికుల యోగక్షేమాలు కోరుతూ వారికి మనోధైర్యం కలగాలని శనివారం పోలవరం బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కరిబండి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, మండల నాయకులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్ష పదవి ఎస్సీ లకే కేటాయించాలి.

### -గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలి.

### -ఎస్సి సెల్ ముఖ్యనేతల విజ్ఞప్తి





**అయినవిల్లి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ముఖ్యనేతలు సమావేశంలో విజ్ఞప్తి చేశారు. గత సంస్థాగత ఎన్నికల సందర్భంగా పార్టీ పెద్దలు మండల పార్టీ అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గీయులకు కేటాయిస్తామన్న హామీని అమలు చేయాలని వారు కోరారు. మండల ఎస్సీ సెల్ ముఖ్యనేతల సమావేశం మోర్త సత్తిబాబు అధ్యక్షతన ముక్తేశ్వరంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలపార్టీ అధ్యక్ష పదవి తెలుగుదేశం పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం కల్పించాయని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు సాకుగా చూపించి ఎస్సీ సామాజిక వర్గాన్ని టిడిపికి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఇతర పార్టీల ఆరోపణలను తిప్పికొట్టి పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ప్రతిఫలించేందుకు మండల పార్టీ అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్నారు. పార్టీ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ గతంలో ఇచ్చిన హామీని అమలుచేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్.ఆర్.డి.సభ్యుడు నేదునూరి వీర్రాజు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు గెల్లా అశోక్, సర్పంచ్ కాకర బాబ్జి, ఇరిగేషన్ డి.సి కాకర శ్రీనివాస్, సర్పంచ్ కుమ్మరి రమణ, మాజీ సర్పంచ్ లు గుమ్మళ్ళ సాగర్, పెట్టా పండు, కుంచే చంద్ర కాంతుడు, సీనియర్ నాయకులు సరెళ్ళ సత్యనారాయణ, పోతుల వెంకట రావు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగా ప్రసాద్, ఐ టిడిపి మండల అధ్యక్షుడు కాగిత సత్యనారాయణ, గెడ్డం రమేష్, పెట్టా వెంకటేశ్వరరావు, వార అశోక్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ కు విరాళాలు



**అయినవిల్లి మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రసిద్ధ విఘ్నేశ్వరాలయాన్ని పలువురు భక్తులు దర్శించి అన్నప్రసాద ట్రస్టుకు విరాళాలు అందచేశారు. వీరిలో ముంబాయి కి చెందిన దోనేపూడి జగదీష్ కుటుంబ సభ్యులు రూ .1,00,000/- లు అందజేయగా ముమ్మిడివరం మండలం తానేలంక గ్రామానికి చెందిన జగత వెంకట గంగాధర్ విజయలక్ష్మి రూ.10,116/- లు సమర్పించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించారు. అనంతరం శ్రీ స్వామి చిత్రపటం అందజేసినారు. వారిని ఆలయ కార్యనిర్వహణాధికారి అభినందించినారు.

## సమాజ సేవలో శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ



**రావులపాలెం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రావులపాలెం గ్రామంలో తమ వంతు సహాయంగా మేము ఉన్నామంటూ ముందుకు వస్తున్న సేవా సంస్థ శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ. రావులపాలెం గ్రామానికి చెందిన ఆకుల లోవరాజు (జర్నలిస్టు) మోటార్ సైకిల్ యాక్సిడెంట్ జరిగి కుడి కాలికి తీవ్ర గాయాలు అవ్వడంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో కాలికి మూడు చోట్ల ఆపరేషన్ జరిగి చికిత్స పొందుతున్నాడు. అయితే లోవరాజుకు ఆర్థిక సాయం చేసేందు శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవాసంస్థ స్పందించి శనివారం సాయంత్రం సంస్థ సభ్యులు రూ.12500 పన్నెండు వేల ఐదువందల రూపాయలు చెక్ ను లోవరాజు పెదనాన్న పెద్దమ్మ గండు నాగేశ్వరరావు వెంకటలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ సభ్యులకు లోవరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగూరి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (సతీష్), పడాల సోమిరెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి, బొక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ భయం నేపథ్యంలో అప్రమత్తత అత్యావశ్యకం

## -పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి-ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ‘ఆల్ ఔట్ డిఫెన్స్’ పుస్తకావిష్కరణ -యుద్ధ సమయాల్లో ప్రజలకు రక్షణపై అవగాహన కలిగించేలా పుస్తకం



**భీమవరం, మే 10 :మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

“యుద్ధ భయాందోళనల మధ్య నిరాయుధ ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మనందరిది. తగిన సమాచారం, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడమే ప్రజల ప్రాణాలను కాపాడగల మార్గం,” అని జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ‘ఆల్ ఔట్ డిఫెన్స్’ అనే పౌర రక్షణ హ్యాండ్ బుక్ ను నాగరాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీన్ అస్మి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం సివిల్ డిఫెన్స్ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ 29 పుటల పుస్తకంలో యుద్ధ పరిస్థితులలో సాధారణ పౌరులు అనుసరించవలసిన ప్రామాణిక ప్రక్రియలు వివరించబడ్డాయి. శత్రు దాడులు, బాంబు దాడులు, భారీ ఆయుధాల వాడకం సమయంలో ఎలా స్పందించాలి అనే విషయాలు ఇందులో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ, “ప్రతి పౌరుడూ ఈ పుస్తకాన్ని చదివి, అందులో పేర్కొన్న సూచనలు పాటించాల్సిన అవసరం ఉంది. అవగాహన కలిగిన వ్యక్తి మాత్రమే తనను తాను, ఇతరులను రక్షించగలడు,” అన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రధాన కారకుడిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశన్ నిలిచారు. పుస్తక ముద్రణ, పంపిణీ వ్యవస్థను సమర్థంగా సమన్వయం చేశారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రతి ఇంటికీ ఈ పుస్తకం అందేలా చర్యలు చేపట్టారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, పౌర రక్షణపై జిల్లాలో చేపట్టిన ఈ చర్యలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భీమవరంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీ ఆలూరి సీతారామరాజు విగ్రహం నుంచి రతన్ టాటా విగ్రహం వరకు జరిగింది. కేంద్ర ఉక్కు , భారీ పరిశ్రమల సహాయమంత్రి బీఆర్ఎస్ వర్మ ర్యాలీకి నాయకత్వం వహించారు. జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలి

## -క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**దేవరపల్లి, మే 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలను మరింత ప్రోత్సహించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో శనివారం నాడు అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో క్రీడలు ఎంతో అవసరమని క్రీడల వల్ల ఆరోగ్యం చెక్కబడి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు ఈ సందర్భంగా క్రికెట్ టోర్నీని ప్రారంభించారు టోర్నీకి సహకరించిన దాత దేవరపల్లి గ్రామ కార్యదర్శి నిట్ట రవి కిషోర్ కుమారుడు మోహిత్ నాగును ఎమ్మెల్యే మద్దిపాటి ప్రశంసించారు దేవరపల్లి హైస్కూల్ మైదానంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తాను కృషి చేస్తానని తెలిపారు ఇదేవిధంగా జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయటానికి గోపాలపురం నియోజకవర్గం స్థాయిలో కమిటీ వేస్తామని ఈ కమిటీకి రామన్నపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్ రూపకల్పన చేస్తారని తెలిపారు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం క్రీడలు అంటే దేవరపల్లి దేవరపల్లి అంటే క్రీడలని మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు జాతీయ స్థాయిలో అనేక మంది క్రీడాకారులు దేవరపల్లి నుంచి వివిధ పోటీల్లో పాల్గొన్నారు నేటి యువత క్రీడలపై దృష్టి సాధించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులు స్థానిక నాయకులను ఘనంగా సత్కరించారు అనంతరం దేవరపల్లిలో పొగాకు బోర్డు నుండి వెంకటేశ్వర నగర్ కు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 25లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు అనంతరం దేవరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఒక కోటి 50లక్షల రూపాయలు నిర్మించిన రెండు ఫీడర్లను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో లోవోల్టేజ్ లేకుండా చూస్తామని తెలిపారు గోపాలపురం నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు ఎలక్ట్రికల్ ఎస్ ఈ తిలక్ కుమార్ డి ఈ నారాయణ అప్పారావు ఏడిఈ రవిశంకర్ ఏఈ చిలక వెంకట్రావు తదితరులు విద్యుత్ శాఖ పై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు సమస్యలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు సర్పంచ్ కడిమి వీర కుమారి దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నమని హరికృష్ణ సుంకర దుర్గారావు కొయ్యలమూడి చినబాబు ఉప్పులూరి రామారావు గద్దె సుబ్రమణ్యం బల్లసూర్యచక్రం కరటూరి శ్రీనివాస్ బిక్కిన నాగరాజు పెనుమత్సకే భీమరాజు కొండపల్లి దొరయ్య ఓరుగంటి లక్ష్మీపతిరాజు యాగంటి వెంకటేశ్వరరావు కరుటూరి బాలాజీ ఓరుగంటి శ్రీనివాస రాజు లక్ష్మీపతి రాజు,రామన్నపాలెం హై స్కూల్ హెచ్ఎం పేరం రవీంద్ర దేవరపల్లి పి ఈ టి ఓరుగంటి నాగరాజు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు, మాధవరపు వెంకటేశ్వరరావు, కంబాల సత్తిబాబు, సూరిశెట్టి బాలు, అని శెట్టి గంగరాజు, కూటమి నేతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులపై హర్షం

## -చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**రాజమహేంద్రవరం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పంచాయతీరాజ్ వ్యవస్థలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల సమస్యలను కూటమి ప్రభుత్వం వేగంగా పరిష్కరించడం పట్ల తూర్పుగోదావరి జిల్లా(రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్లు) గ్రామ పంచాయతీ రాజ్ అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం ఎన్జీవో హాల్లో శనివారం జరిగిన డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పదోన్నతులు ఇస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల విస్తరణాధికారి(ఈవోపీఆర్డీ)లకు డిప్యూటీ ఎంపీడీవో హోదా కల్పించడం హర్షనీయమన్నారు. అలాగే గ్రేడ్-1,2,3,4 గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు గ్రేడ్-5,6 సచివాలయ కార్యదర్శిలకు పదోన్నతులు కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠ పరుస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఇవే ఇవే గాక కొత్తగా జనాభా, ఆదాయం ప్రాతిపదికన పంచాయతీ గ్రేడ్ లను విభజించడం కూడా మంచి పరిణామం అన్నారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీ తో పాటు గ్రేడ్-1,2,3 పంచాయతీలుగా విభజించి ఆయా పంచాయతీల పరిపాలన సౌలభ్యానికి తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. అలాగే ఈ నూతన గ్రేడ్ ల కూర్పులో ఆయా గ్రామ పంచాయతీలకు అవసరమైన పోస్ట్ ల వివరాలు పై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఇదిలా ఉండగా మండల,డివిజన్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా స్థాయి కమిటీ నియామాకానికి చర్చించుకున్నారు. గ్రామ కార్యదర్శిల పని ఒత్తిడులు తగ్గించడానికి కార్యచరణ కార్యక్రమాలు రూపొందించి అధికారులు దృష్టికి తీసుకెళ్లడానికి కూడా నిర్ణయించుకున్నారు. తొలుత ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ సమావేశంలో కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి కట్టించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోల సంఘం నాయకులు పి వెంకటరత్నం, కెవివిఎస్ఎన్ మూర్తి, మిల్టన్, రాజమహేంద్రవరం డివిజనల్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు టంకాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకా ప్రసాద్, ట్రెజరర్ అయినవిల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ విజయా రెడ్డి, కొవ్వూరు డివిజన్ నాయకులు కాజా, వల్లీ, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలంటూ వేమగిరిలో ర్యాలీ నిర్వహించిన ముస్లింలు





**కడియం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్మూలించాలంటూ తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరికి చెందిన ముస్లింలు శనివారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వందల సంఖ్యలో ముస్లింలు వేమగిరి జంక్షన్ చేరుకుని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ఈ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ ఇండియాకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు షేక్ బాబ్జి, అబ్దుల్లా, మస్తాన్, వల్లి లు మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ సింధూర సక్సెస్ అవ్వాలన్నారు. మేమంతా భారతీయులమని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళన చేపట్టడానికైనా ముందుంటామన్నారు. మతాలకు అతీతంగా ఉగ్రవాదాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా బాగుపడిన చరిత్ర లేదన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కడియం ఇన్స్పెక్టర్ అల్లు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆపరేషన్ కగార్’కు తాత్కాలిక బ్రేక్.

## -ఏజెన్సీ గ్రామాలు రిలాక్స్

**తెలంగాణ మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తెలంగాణ -ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఆపరేషన్ కగార్‌పై సింధూర్ ఎఫెక్ట్ పడ్డది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఆర్మీ బలగాలు కర్రెగుట్టలో చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్ పడింది. కర్రెగుట్టను జల్లెడ పడుతున్న బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. సుమారు 5వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తుంది. తెలంగాణ సరిహద్దులోని హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని కోబ్రా జవాన్లకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భారత్-పాక్ వార్ నేపథ్యంలో కర్రెగుట్టల నుండి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి రేపు ఉదయంలోపు భారత్- పాక్ సరిహద్దుల్లోకి సీఆర్‌పీఎఫ్ బలగాలు వెళ్లనున్నాయి. %జ్రాఖీ% బలగాలు వెనక్కి వెళ్తుండడంతో ఏజెన్సీ గ్రామాలు రిలాక్స్ అయ్యాయి.

# స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత ర్యాలి ప్రసాద్ రచించిన “విశాఖపట్నం చరిత్ర” పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది.




**కాకినాడ మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ఈనాటి తరానికి విశాఖపట్నం ప్రాచీన కాలం నుండి విశిష్టతను తెలిపేది ఈ విశాఖపట్నం చరిత్ర పుస్తకమని, నేటి సోషల్ మీడియా కాలంలో పుస్తక పఠనం చాలా తగ్గిందని, తిరిగి యువత మన ప్రాంతం చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎన్.బుచ్చిరెడ్డి మాట్లాడుతూ చరిత్ర రచనలు చేయడం రాబోయే తరాలకు చాలా అవసరమని రచయిత ర్యాలి ప్రసాద్ ఆ పనిని చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త తాడి మాచారెడ్డి మాట్లాడుతూ సమాజం చరిత్రను ఆసక్తిగా చదివే విధంగా రచయిత ఈ పుస్తక రచన చేశారని అభిప్రాయ పడ్డారు. రచయిత ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని కాలం నుండి విశాఖపట్నం చారిత్రకంగా తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తుందని, ఆ చరిత్ర నేటి తరానికి అందించాలని ఈ పుస్తకం రచించినట్లు తెలియజేశారు. అనంతరం రచయిత ర్యాలి ప్రసాదును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్. సూర్య భాస్కర్, టివివి సత్యనారాయణ,కె.రామరాజు, వడిశెట్టి భాస్కర రెడ్డి, పలువురు సాహిత్యాభిమానులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# 11న టూత్ యూనివర్స్ ఇంటర్నేషనల్ వింగ్ ప్రారంభం

## -కృష్ణా డెంటా క్యూర్ అధినేత డా బలభద్ర సురేష్ కుమార్ వెల్లడి



**రాజమహేంద్రవరం, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత 26ఏళ్లుగా దంత వైద్య రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న అధునాతన సేవలను అందిపుచ్చుకుని, వైద్యం అందిస్తున్న కృష్ణా డెంటా క్యూర్ లో ఇప్పుడు మరిన్ని అధునాతన సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం గం 8.40నిలకు ‘టూత్ యూనివర్స్ ఇంటర్నేషనల్ వింగ్’ ప్రారంభిస్తున్నట్లు కృష్ణా డెంటా క్యూర్ అధినేత డా బలభద్ర సురేష్ కుమార్ చెప్పారు. స్థానిక దేవీచౌక్ లోని కృష్ణా డెంటా క్యూర్ లో శనివారం ఉదయం డా హిమబిందు, కృష్ణ మీగల్, డా జ్యోత్స్న , డా తేజస్వి డా దివ్య తదితరులతో కల్సి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎపి బ్రాంచ్ మాజీ చైర్మన్ డా ఆరుమళ్ళ శ్రీధర్ రెడ్డి, ఇండియన్ డెంటిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ విభాగం గౌరవ కార్యదర్శి డా కె అజయ్ బెనర్జీ ముఖ్య అతిధులుగా పాల్గొంటారని,ఎపి ఐ ఐ సి మాజీ చైర్మన్ శ్రీఘా కోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం గౌరవ అతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. సిములేషన్ అనే అత్యాధునిక పద్ధతిలో ట్రీట్ మెంట్ కి ముందే పంటి వరుస ఆకృతి ఎలా మారబోతోందో చూపించి కాన్ఫిడెంట్ గా ట్రీట్ మెంట్ చేయించుకునేలా సహకరించే టూత్ ఇన్ లైన్ విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు డా సురేష్ కుమార్ చెప్పారు. వంకర పళ్ళను డిజిటలైజేషన్ ద్వారా సరిచేసి, అందమైన చిరునవ్వును ఈ విధానంలో అందిస్తామని తెలిపారు. మిస్సయిన పళ్ళను ఆధునిక సాంకేతికతతో ఒక్కరోజులోనే అమర్చే ప్రత్యేకమైన టూత్ ప్లాంట్ అనే డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ ఏర్పాటుచేసినట్లు ఆయన చెప్పారు. దీనివలన వెంటనే తినగలిగే సామర్థ్యం వస్తుందన్నారు. పేషెంట్ కి ఎలాంటి భయం , ఆందోళన లేకుండా ట్రీట్ మెంట్ చేయించుకోడానికి కొన్షియల్ సెడేషన్ పద్ధతి అనుసరిస్తామని డా సురేష్ కుమార్ చెప్పారు. ఇంట్రా ఓరల్ స్కానర్, సిఎడి సాఫ్ట్ వేర్ వినియోగించి పంటిపైన క్యాప్ ని డిజైన్ చేసి అమర్చే విధానం కోసం రాజమండ్రిలో మొట్టమొదటి సరిగా మిల్లింగ్ మిషన్ అనే అడ్వాన్స్ డ్ ఎక్విప్ మెంట్ తెచ్చామని ఆయన చెప్పారు. కేవలం రెండు గంటల్లోనే నాణ్యమైన క్రౌన్ తయారుచేసి, క్యాప్ ఫిక్స్ సదుపాయాన్ని టూత్ ఫ్యాక్టరీగా పిలుస్తారని తెలిపారు. దంతవైద్య రంగంలో వచ్చే మార్పులను అధ్యయనం, అభ్యాసం కోసం జ్ఞాన కేంద్రంగా, ఆవిష్కరణల కేంద్రంగా ఆధునిక శిక్షణ విభాగంగా టూత్ టాల్క్ అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. నొప్పి తెలియకుండా దంతవైద్యం చేసే అన్ని సౌకర్యాలను కృష్ణా డెంటా క్యూర్ అందుబాటులోకి తెచ్చి అందిస్తున్న వైద్య సేవలను అందరూ ఉపయోగించుకోవాలని డా సురేష్ కుమార్ కోరారు. తొలుత కెకె యాడ్స్ రాంపల్లి కృష్ణసాయి స్వాగతం పలికారు

తెలుగురాష్ట్రం దినపత్రిక

## కబడ్డీ ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం





**జగ్గయ్యపేట, మే 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**
జగ్గయ్యపేట పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ గ్రౌండ్ నందు చత్రపతి శివాజీ ఫౌండేషన్, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శనివారం నుండి ఉచితంగా కబడ్డీ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చు అని అన్నారు. క్రీడలపట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి, యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఉచిత కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ పార్టీ అధ్యక్షుడు రాజా, కబడ్డీ కోచ్ శ్యామ్, కర్రసాము కోచ్ నరేష్, మహిళల కోచ్ రమ్య, అసిస్టెంట్ బ్యాడ్మింటన్ కోచ్ జీవన్, గాలం శ్రీను, బాల, కోటి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**జగ్గయ్యపేట, మే 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**





చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శంకర్ నేత్ర చికిత్సాలయం సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, రావూరి విశ్వనాథం, తాళ్లూరి వెంకటేశ్వర రావు, కారుపాటి డేవిడ్, రావూరి శ్రీను, మల్లెబోయిన జ్వాలా, దోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్, నాయిని రజిని, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లికి వందనం

**కామవరపుకోట, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**



చిన్నతనం నుంచే పిల్లలకు తల్లిదండ్రులను, గురువులను గౌరవించేలా నేర్పించాలని ఐసిడిఎస్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు అధికారిణి వయోల అన్నారు. కామవరపు కోటలో మాతృ దినోత్సవం సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. మడిమల కోమాలిక, వెలుగు తేజ అనే విద్యార్థులు వారి తల్లులను సత్కరించారు. అంగన్వాడి సూపర్వైజర్స్ మంగాదేవి, వీర కుమారి, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## సింహంలా గర్జించిన మురళి నాయక్



**చింతలపూడి, మే10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
సింహంలా సమరంలో గర్జించి దేశం కోసం తనువు చాలించిన షహీద్ మురళి నాయక్ కి చింతలపూడి పట్టణ పౌరులు శనివారం బోసు బొమ్మ సెంటర్ వద్ద అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిదరాల మధుబాబు, బిజెపి నాయకులు తంటేపూడి వరప్రసాద్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అసువులు బాపిన మురళి నాయక్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు. పాకిస్తాన్ ముష్కరులను మట్టు పెట్టేందుకు భారత సైన్యం చేస్తున్న ఆపరేషన్ సింధూర్ కు మనమందరం బాసటగా నిలవాలని, విభిన్న మతాలు విభిన్న కులాలు ఉన్న భారత దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పాలని అన్నారు. మురళి నాయక్ అమర్ రహే అని నినదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయస్వామికి అభిషేక సేవ





**జంగారెడ్డిగూడెం, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**
గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు త్వరలో స్వయంభువుగా వెలసిన శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేక సేవ సందర్భంగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తకంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల విరాళాల ద్వారా రూ. 1,57,874 సమకూరినది. స్వామివారి నిత్య అన్నదాన సత్రం నందు సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. స్వామివారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యమును కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ కూర గంటి రంగారావు పర్యవేక్షణలో తెగని ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి ఆర్. వి. చందన తెలిపారు.

## నేడు బ్రాహ్మణ సమాఖ్య భవనానికి శంకుస్థాపన- పరస.




**కోరుకొండ మే 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
నేటి ఉదయం 6:43 నిమిషాలకు శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్లు అధ్యక్షులు పరస శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయున్నారని తెలిపారు. కోరుకొండ దేవుని కోనేరు సూర్య భగవానుని ఆలయం వద్ద బ్రాహ్మణ సమాఖ్య భవన నిర్మాణానికి,బ్రాహ్మణ పెద్దలు అంగీకరించడం జరిగిందన్నారు. మండలంలోని యావన్మంది బ్రాహ్మణ సమైక్య నాయకులు, సంఘ సభ్యులు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సైనికుడు మురళి నాయక్ కి ఘన నివాళి



**జగ్గయ్యపేట, మే 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**
భారత సైన్యంలో విధులు నిర్వహిస్తూ శ్రీ సత్యసాయి జిల్లాకి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు అమరుడయ్యారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ చిత్రపటానికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డిసి చైర్మన్ ఏలూరి గోపాలరావు, డిసి వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, హరి నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రోషన్ పుట్టినరోజు



**చింతలపూడి, మే 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**
చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పుట్టినరోజు వేడుక చింతలపూడిలో ఘనంగా నిర్వహించారు. మొదటగా సాయిబాబా గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ లో కూటమి నాయకులు, కార్యకర్తలు, జన సందోహం మధ్య కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే రోషన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రోషన్ పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే రోషన్ అభినందించారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలి

**అయినవిల్లి, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**



ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మండల బిజెపి నేతలు విఘ్నేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుడుపూడి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో దేశ భద్రత కోసం జరుగుతున్న ఆపరేషన్లో భాగంగా పి. గన్నవరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లిల్లి వెంకటేశ్వరరావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, చెరుకూరి గోపాలకృష్ణ, ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని భారత్ సైనికులు ప్రజలు సురక్షితంగా ఉండాలని దేశవ్యాప్త దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రమూర్తి, రాష్ట్ర మహిళా మోర్చా ఆకుమర్తి బేబీ రాణి, పితాని వెంకటేశ్వరరావు రాజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికా సదస్సులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**దేవరపల్లి, మే 10(తెలుగురాష్ట్రం విలేకరి):**



గోపాలపురం నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధికి గ్రామాలలో అభివృద్ధి గ్రామ ప్రణాళిక సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు దేవరపల్లిలో శనివారనాడు ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణమండపంలో దేవరపల్లి గ్రామ అభివృద్ధి ప్రణాళిక సదస్సు శనివారం ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతమని 85 గ్రామపంచాయతీలు ఉన్నాయి ప్రతి పంచాయతీలోనూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేయటానికి గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు దేవరపల్లి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని గోపాలపురం నియోజకవర్గంలో దేవరపల్లి ఎంతో పెద్ద పంచాయతీ అని దేవరపల్లి గ్రామపంచాయతీని రాబోవు నాలుగు సంవత్సరాలలో మున్సిపాలిటీగా చేయటానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు దేవరపల్లి మున్సిపాలిటీ అయితే కేంద్ర నిధులు వస్తాయని ఆయన తెలిపారు అనంతరం గౌరీపట్నం దుద్దుకూరు బంధపురం యర్నగూడెం గ్రామాలలో సదస్సులు నిర్వహించారు ఆయా గ్రామాలలో చేపట్టనున్న కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్,తెలుగుదేశం నేతలు కొయ్యలమూడి చినబాబు గన్నమని హరికృష్ణ సుంకర దుర్గారావు యాగంటి వెంకటేశ్వరరావు ఉప్పులూరి రామారావు, గద్దె సుబ్రమణ్యం,కె భీమరాజు కె దొరయ్య బిక్కిన నాగరాజు పెనుమత్స సుబ్బరాజు ఓరుగంటి లక్ష్మీపతి రాజు కరటూరి శ్రీనివాస్ తంగిళ్ళ మునేశ్వరరావు కుక్కల నాగేంద్ర కరటూరి బాలాజీ గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ నేతలు మాధవరపు వెంకటేశ్వరరావు కంబాల సత్తిబాబు సూరిశెట్టి బాలు అని శెట్టి గంగరాజు మహిళ నేతలు కూటమినేతలు తదితరులుపాల్గొన్నారు

# IPL 2025 కొత్త షెడ్యూల్ ఇదేనా..

## రీఎంట్రీలో తొలి మ్యాచ్‌లో తలపడే జట్లు ఏవంటే?

**IPL 2025 పాయింట్ల పట్టికను పరిశీలిస్తే, శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ మెరుగైన నెట్ రన్ రేట్‌తో టాప్-1లో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండవ స్థానంలో ఉంది. ఈ రెండు జట్లు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఎనిమిది విజయాలు సాధించాయి.**



భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ వాయిదా పడింది. భద్రతా కారణాల దృష్ట్యా, భారత క్రికెట్ నియంత్రణ మండలి టోర్నమెంట్‌ను దాదాపు వారం పాటు వాయిదా వేయాలని నిర్ణయించింది. దీంతో అభిమానుల్లో ఓ ప్రశ్న మొదలైంది. IPL 2025లో మిగిలిన 16 మ్యాచ్‌లు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయి? అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ఐపీఎల్ 2025 ఈ రోజున మళ్ళీ ప్రారంభం..

ఇరుదేశాల మధ్య పెరుగుతున్న సైనిక వివాదం కారణంగా, భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని IPL 2025 ను తాత్కాలికంగా వాయిదా వేయాలని BCCI నిర్ణయించింది. ప్రస్తుత పరిస్థితుల్లో టోర్నమెంట్‌ను కొనసాగించడం సముచితం కాదని బోర్డు అధికారి ఒకరు తెలిపారు.

అదే సమయంలో, కొన్ని నెలల తర్వాత (జులై, ఆగస్ట్) ఐపీఎల్ 2025 మళ్ళీ ప్రారంభమవుతుందని ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. బంగ్లాదేశ్ పర్యటన, ఆసియా 2025 కప్ కోసం ఇప్పటికే కేటాయించిన సమయాన్ని ఉపయోగించి టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లను నిర్వహించడానికి BCCI ప్రయత్నించవచ్చని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది.

### మొదటి మ్యాచ్‌లో ఢీ కొట్టేది ఎవరంటే?

IPL 2025 మళ్ళీ ప్రారంభమైనప్పుడల్లా, మొదటి మ్యాచ్ పంజాబ్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. మే 8న, ధర్మశాలలో 58వ మ్యాచ్ కోసం రెండు జట్లు ఒకదానికొకటి తలపడాల్సి ఉంది. కానీ, పాకిస్తాన్ డ్రోన్ దాడి కారణంగా, ఎటువంటి ఫలితం లేకుండా మ్యాచ్ రద్దు చేశారు.

ఇటువంటి పరిస్థితిలో PBKS vs DC మ్యాచ్‌ను పునఃప్రారంభించాలని బీసీసీఐ నిర్ణయించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ జట్టు మ్యాచ్ నిలిపివేయడానికి ముందు 10.1 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.

### పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో..

IPL 2025 పాయింట్ల పట్టికను పరిశీలిస్తే, శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ మెరుగైన నెట్ రన్ రేట్‌తో టాప్-1లో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండవ స్థానంలో ఉంది. ఈ రెండు జట్లు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఎనిమిది విజయాలు సాధించాయి.

పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ వరుసగా మూడు, నాల్గవ స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఇది కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్

---

**ఒకే ఒక్క తప్పు.. కట్‌చేస్తే..**

# వరుసగా రెండోసారి ట్రోఫీ గెలిచే ఛాన్స్ మిస్..?

**కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు IPL 2025 సీజన్ వారి అంచనాలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. జట్టు యాజమాన్యం చేసిన ఒక తప్పు ఈ సంవత్సరం మొత్తం జట్టుకు వినాశకరమైనదిగా నిరూపితమైంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు యాజమాన్యం వెంకటేష్ అయ్యర్ కోసం రూ.23.75 కోట్లు ఖర్చు చేసింది.**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో, శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 9 జట్లను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. కానీ, మెగా వేలానికి ముందు కేకేఆర్ అయ్యర్‌ను రిటైన్ చేసుకోలేదు. అలాగే, వేలంలో అతని కోసం RTMను ఉపయోగించలేదు.

దీంతో శ్రేయాస్ అయ్యర్ IPL 2025లో పంజాబ్ కింగ్స్ జట్టు దక్కించుకుంది. దీంతో కేకేఆర్ ప్రస్తుత సీజన్ టైటిల్ డిఫెన్స్ బాధ్యతను అజింక్య రహానెకు అప్పగించింది. కానీ, ఒకే ఒక్క ఆటగాడి తప్పు కారణంగా, ఈ సీజన్‌లో జట్టు ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఈ సంవత్సరం వరుసగా టైటిళ్లు గెలుచుకోవాలనే కలను ఆ జట్టు చేసిన ఒక పొరపాటు చెదిరిపోయేలా చేసింది.

### ఒక్క పొరపాటుతో కేకేఆర్‌కు భారీ నష్టం..

కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు IPL 2025 సీజన్ వారి అంచనాలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. జట్టు యాజమాన్యం చేసిన ఒక తప్పు ఈ సంవత్సరం మొత్తం జట్టుకు వినాశకరమైనదిగా నిరూపితమైంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు యాజమాన్యం వెంకటేష్ అయ్యర్ కోసం రూ.23.75 కోట్లు ఖర్చు చేసింది.మరోవైపు, KKR నిర్ణయం క్రికెట్ నిపుణులను కూడా ఆశ్చర్యపరిచింది. జట్టు యాజమాన్యం వద్ద డబ్బు ఉన్నప్పటికీ, KKR శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్‌కు రూ. 26.75 కోట్లకు అప్పగించింది. ఆ తర్వాత వెంకటేష్ అయ్యర్ లాంటి ఆటగాడిపై రూ. 23.75 కోట్లు పెట్టుబడి పెట్టింది. దీంతో కేకేఆర్‌పై నిరంతరం ప్రశ్నల వర్షం కురుస్తోంది.

### వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్.. కట్‌చేస్తే.. ఫామ్ కోల్పోయిన కాస్ట్లీ ప్లేయర్..

వేలంలో భారీ ధరకు అమ్ముడైన తర్వాత, వెంకటేష్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా చేయవచ్చని భావించారు. కానీ, అయ్యర్‌కు బదులుగా, జట్టు యాజమాన్యం ఈ బాధ్యతను అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ అజింక్య రహానెకు అప్పగించింది. వెంకటేష్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. జట్టుకు ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన తర్వాత, ఈ సీజన్‌లో తన అనుభవాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటాడని, జట్టు మళ్లీ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషిస్తాడని భావించారు. కానీ, ఈ సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ అందరినీ నిరాశపరిచాడు.

### అయ్యర్ బ్యాట్ పని చేయలే..

కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రూ. 23.75 కోట్లకు కొనుగోలు చేసిన ధరకు వెంకటేష్ అయ్యర్ పూర్తిగా అనుగుణంగా ఉంటాడని భావించారు. కానీ, ఈ సీజన్‌లో ఇప్పటివరకు అతను 11 మ్యాచ్‌లలో 7 ఇన్నింగ్స్‌లలో 20.28 సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 139.21గా ఉంది. కేకేఆర్ జట్టు యాజమాన్యం వెంకటేష్ అయ్యర్‌కు బదులుగా శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడి ఉంటే లేదా ముందుగానే వెంకటేష్‌ను అట్టిపెట్టుకుని ఉంటే, బహుశా వేలంలో మ్యాచ్ విన్నింగ్ ఆటగాళ్లను తమ జట్టులో భాగం చేసుకుని, పేలవమైన

---

# కోహ్లీని భర్తీ చేసేది ఈ ముగ్గురే.. లిస్ట్‌లో టీమిండియా అన్‌లక్కీ ప్లేయర్?



**భారత క్రికెట్ ఇప్పుడు డబుల్ షాక్‌ను ఎదుర్కోబోతోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, ఇప్పుడు స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావచ్చని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే విరాట్ కోహ్లీ ఈ విషయాన్ని ప్రకటించవచ్చు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు? ఈ ప్రశ్నలకు బీసీసీఐ సమాధానాలు వెతకడం ప్రారంభించింది. విరాట్ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయగల ముగ్గురు ఆటగాళ్ళు కూడా ఉన్నారు. ఈ ఆటగాళ్ళలో ఒకరు దేశీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించగా.. ఐపీఎల్‌లో ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ ముగ్గురు ఆటగాళ్లు - కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటీదార్.**

### దేశవాళీ క్రికెట్‌లో కరుణ్ నాయర్ సంచలనం..

ఇప్పటివరకు భారతదేశం నుంచి ఇద్దరు ఆటగాళ్ళు మాత్రమే టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేశారు. మాజీ ఓపెనర్లు వీరేంద్ర సెహ్వాగ్, కరుణ్ నాయర్. ట్రిపుల్ సెంచరీ సాధించిన తర్వాత కరుణ్ నాయర్ భారత జట్టు నుంచి అదృశ్యమైనప్పటికీ, అతను దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించాడు. విరాట్ కోహ్లీ స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకోవచ్చు. కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారతదేశం తరపున 6 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ 7 ఇన్నింగ్స్‌లలో, అతను 62.33 సగటుతో 374 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోరు 303 నాటౌట్ పరుగులు. 2016లో చెన్నైలోని చేపాక్ మైదానంలో ఇంగ్లాండ్‌పై అతను ఈ ఘనత సాధించాడు. ఇటీవలి కాలంలో, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో అనేక సెంచరీలు సాధించాడు. కరుణ్ నాయర్‌తో పాటు రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్ కూడా ఈ రేసులో ఉన్నారు.

### ఈ ఆటగాళ్ళు కూడా రేసులో..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్, అదే జట్టుకు చెందిన తుఫాన్ బ్యాట్స్‌మన్ దేవదత్ పడిక్కల్ కూడా టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయగలరు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు IPL 2025లో అద్భుతంగా రాణించారు. రజత్ పాటిదార్ భారతదేశం తరపున 3 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో విఫలమయ్యాడు. 10.50 సగటుతో 63 పరుగులు మాత్రమే చేశాడు. ఇది కాకుండా, RCB కెప్టెన్ మధ్యప్రదేశ్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. అతను దేశీయ క్రికెట్‌లో 68 మ్యాచ్‌లు ఆడి 13 సెంచరీలు చేశాడు. ఇది కాకుండా, అతను 43.07 సగటుతో 4738 పరుగులు కూడా చేశాడు.

దేవదత్ పడికల్ గురించి చెప్పాలంటే, అతను టీం ఇండియా తరపున 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మూడు ఇన్నింగ్స్‌లలో, అతను 30.00 సగటుతో 90 పరుగులు చేశాడు. అందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. అతను ఇప్పటివరకు రంజీలో 43 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 71 ఇన్నింగ్స్‌లలో 57.81 సగటుతో 2815 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు ఉన్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు తమ ప్రదర్శన ఆధారంగా టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ స్థానాన్ని కూడా భర్తీ చేయగలరు.

---

# ఐపీఎల్ రద్దయినా, బీసీసీతోపాటు ఫ్రాంచైజీలకు నో లాస్..

**భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ 2025 IPLను ఒక వారం వాయిదా వేసింది. ఒకవేళ వారం తర్వాత కూడా ఐపీఎల్ ముందుకుసాగకపోతే, బీసీసీఐతోపాటు ఫ్రాంచైజీలకు ఎంత నష్టం వస్తుంది, అసలు బీసీసీఐ ఏం ప్లాన్ చేసిందో ఇప్పుడు తెలుసుకుందాం..**



భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని, 2025 ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేయాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ సీజన్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. 58వ మ్యాచ్ సగంలోనే ఆగిపోయింది. ఈరోజు తదుపరి ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రకటించిన బీసీసీఐ, టోర్నమెంట్‌ను వారం పాటు వాయిదా వేసింది. అయితే, ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ రద్దు చేస్తే.. బీసీసీఐ, ఫ్రాంచైజీలు ఎంత నష్టపోతారనేది అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. దీనికి సమాధానం ఏమిటంటే, ఐపీఎల్ రద్దు అయితే, బీసీసీఐకి లేదా ఫ్రాంచైజీలకు ఎటువంటి నష్టం ఉండదు.

### బీసీసీఐకి ఎలాంటి నష్టం లేదు..

ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత పరిస్థితి స్పష్టంగా ఉంటే, ఈ సీజన్ కొత్త విండోలో పూర్తవుతుంది. అంటే, మిగిలిన మ్యాచ్‌లకు బీసీసీఐ కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తుంది. అయితే, వచ్చే వారం పరిస్థితి మెరుగుపడకపోతే, టోర్నమెంట్ నిర్వహించలేకపోతే, ఐపీఎల్ రద్దు చేసినా, ఎవరికీ ఎటువంటి నష్టాలు జరగవు. దీని వెనుక ఉన్న కారణం %దీజజ×% బీమా పాలసీ. ఇటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ముందుగానే అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. ప్రజలు వైద్య చికిత్స కోసం, కార్లు, బైక్‌లకు లేదా ఖరీదైన మొబైల్ ఫోన్‌లకు బీమా తీసుకున్నట్లే, IPLకు కూడా బీసీసీఐ బీమా చేసింది. దీంతో పాటు, జట్లు తమ ఆటగాళ్లకు బీమాను కూడా పొందుతాయి. ఫలితంగా ఆటగాళ్ళు గాయపడితే, వారి మొత్తం చికిత్స బీమా పరిధిలోకి వస్తుంది. దీని వలన ఏ ఫ్రాంచైజీకి కూడా ఎటువంటి నష్టం జరగదు.

---

# ఆయన టైం అయిపోయింది తమ్ముళ్లు.. అందుకే అలా చేసాడు! రోహిత్ ఫిట్‌నెస్ పై బోల్డ్ కామెంట్స్..

భారత క్రికెట్‌కు ఎంతో సేవలందించిన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో క్రికెట్ ప్రపంచం ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఇంగ్లాండ్‌తో వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల హై-వోల్టేజ్ సిరీస్‌కు ముందు రోహిత్ ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనం రేపింది. ఆయన రిటైర్మెంట్ ప్రకటించినప్పటి నుంచీ అభిమానులు, నిపుణులు ఎవరూ కూడా దీన్ని నమ్మలేకపోతున్నారు. సోషల్ మీడియా వేదికగా రోహిత్ తన భావోద్వేగపూరిత పోస్టుతో తన పదవీ విరమణను ప్రకటించగా, అది సడెన్ గా జరగడంతో క్రికెట్ లోకమంతా అల్లకల్లోలం అయిపోయింది. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన బోల్డ్ కామెంట్స్ కొత్త చర్చకు తెరలేపాయి. రోహిత్ టెస్ట్ కెరీర్‌పై, ముఖ్యంగా అతని ఇటీవలికాల ప్రదర్శనపై మంజ్రేకర్ విమర్శనాత్మకంగా మాట్లాడారు. “ఆఖరి 15 ఇన్నింగ్స్‌లలో అతను కేవలం 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో 10 ఇన్నింగ్స్‌లు స్వదేశంలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో జరిగినవే. ఓవరాల్‌గా సగటు కేవలం 10.9 మాత్రమే. ఇప్పుడు అతని ప్రస్తుత ఫిట్‌నెస్ స్థాయిని కూడా పరిశీలిస్తే, టెస్ట్ ఓపెనర్‌గా రోహిత్ శర్మ కాలం ముగిసిందనే చెప్పాలి” అంటూ మంజ్రేకర్ తేల్చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీయగా, క్రికెట్ ప్రేమికుల మధ్య తీవ్రంగా చర్చించబడుతున్నాయి. రోహిత్ శర్మ తన కెరీర్‌ను 2013లో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా ప్రారంభించి, అనంతరం ఓపెనర్‌గా స్థిరపడి అపూర్వమైన వారసత్వాన్ని నెలకొల్పాడు. 68 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 9 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు చేసి మొత్తం 2697 పరుగులు చేశాడు. కానీ, గత కొద్ది టెస్టుల్లో రోహిత్‌కు ఊహించని ఒడిదుడుకులు ఎదురయ్యాయి. బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో 4 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 42 పరుగులే చేయగలిగాడు. ఆపై న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో కూడా అతని పోరాటం కొనసాగింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మొదటి టెస్ట్‌ను కోల్పోయిన రోహిత్, తర్వాతి 5 ఇన్నింగ్స్‌లలో కేవలం 31 పరుగులు మాత్రమే సాధించగలిగాడు. ఫలితంగా అతని ఫామ్‌పై, భవిష్యత్‌పై అనేక ప్రశ్నలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌తో సుదీర్ఘ సిరీస్‌కు ముందు తన అద్భుతమైన టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలకాలని రోహిత్ శర్మ నిర్ణయించుకున్నాడు. ఒక శకం ముగిసినట్లే అనిపిస్తున్న ఈ సందర్భంలో, అతని ఫామ్‌పై మంజ్రేకర్ చేసిన విమర్శలు, అభిమానుల భావోద్వేగాలు, క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయాలు కలిసిపోయి ఈ అంశాన్ని హాట్ టాపిక్‌గా నిలిపాయి. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ అందించిన సేవలు మరువలేనివైనా, అతని నిష్క్రమణ నిర్ణయం, దానిపై వచ్చిన స్పందనలు ఆయన సుదీర్ఘ క్రికెట్ ప్రస్థానంలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచిపోతాయి.




తెలుగురాష్ట్రం దినపత్రిక


# చరణ్ మైనపు విగ్రహం లాంచ్



లండన్‌లోని మేడం టుస్సాడ్స్‌లో చరణ్ మైనపు విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. లండన్‌లో మెగా అభిమానులు సందడి చేశారు. మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా ఈ విగ్రహాన్ని త్వరలోనే సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలిస్తారు. శాశ్వతంగా అక్కడే ప్రదర్శనకు ఉంచుతారు. గతంలో మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్ మైనపు బొమ్మలు లాంచ్ కాగా, ఇప్పుడు ఆ జాబితాలో చెర్రీ కూడా చేరారు.

# భారత సైన్యానికి విరాళం ప్రకటించిన విజయ్‌దేవరకొండ





సామాజిక బాధ్యతతో ముందుండే యువ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు.కరోనాతో పాటు వివిధ విపత్తుల సమయంలో ఆయన ఆపన్నులకు అండగా నిలిచిన విషయం తెలిసిందే. కేవలం నటుడిగా కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ఆయన, తాజాగా "ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో భారత సైన్యానికి తనవంతు మద్దతుగా నిలిచారు.తన క్లాత్ బ్రాండ్ రౌడీవేర్ సేల్స్‌లో(%దీత్శుఅస =శీషఎఎషమ్శుతీ ాఝశ్రీవం%) వచ్చే లాభాల్లో కొంత వాటాను ఇండియన్ ఆర్మీకి విరాళంగా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు మేడ్ ఫర్ ఇండియా' అంటూ పోస్ట్ పెట్టారు విజయ్ దేవరకొండ.సినిమాల విషయానికొస్తేవిజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. శుక్రవారం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సినిమాలకు సంబంధించిన తాజా అప్‌డేట్స్‌ను వెల్లడించారు. 'కింగ్‌డమ్' సినిమా తాలూకు పోస్టర్‌ను చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసి విజయ్ దేవరకొండకు జన్మదిన శుభాకాంక్షలందజేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్ డ్రామా చిత్రీకరణ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. బ్రిటీష్‌కాలం నాటి కథ ఇది. రష్మిక మందన్న కథానాయిక. శుక్రవారం స్పెషల్‌పోస్టర్‌ను విడుదల చేసిన మేకర్స్ విజయ్‌కి(%జఅయిఝఎ ఎవఝతీఝనశీఅఝ%) బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ పోస్ట్‌లో ధ్యాన ముద్రలో కనిపిస్తున్నారు విజయ్ దేవరకొండ. అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన్' చిత్రంలో నటించబోతున్న విషయం తెలిసిందే. రూరల్ యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్నారు. త్వరలో రెగ్యులర్ షుటింగ్ మొదలుకానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి కూడా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.


# బాలీవుడ్ మేకప్ ఆర్టిస్ట్ విక్రమ్ గైక్వాడ్ కన్నుమూత



జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ బాలీవుడ్ మేకప్ ఆర్టిస్ట్ విక్రమ్ గైక్వాడ్ (51) శనివారం కన్నుమూశారు. ఈరోజు సాయంత్రం 4 గంటల 30 నిముషాలకు ముంబయిలోని దాదర్‌లోని శివాజీ పార్క్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. హిందీ, మరాఠీ, దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలలో విక్రమ్ పనిచేశారు. తొలుత మరాఠీ సినిమాల్లో పనిచేసిన ఈయన తర్వాత పలు హిందీలో చిత్రాల్లో నటించారు. 2013లో ఓ బెంగాలీ చిత్రానికి ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా జాతీయ అవార్డు అందుకున్నారు. విక్రమ్ గైక్వాడ్ మరణవార్త తెలుసుకున్న మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నివాళులర్పించారు. ఈయన మరణం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. భారతీయ సినిమా, నాటక రంగానికి విక్రమ్ చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. "తెరపై పాత్రలకు ప్రాణం పోసిన మాంత్రికుడు" అని అభివర్ణించారు. విక్రమ్ గైక్వాడ్ మేకప్ ఆర్టిస్ట్ గా చేసిన వాటిలో.. బెల్ బాటమ్, ఉరి : ది సర్జికల్ స్ట్రైక్, బ్లాక్ మెయిల్, దంగల్, పీకే, సూపర్ 30, కేదార్‌నాథ్, థగ్స్ ఆఫ్ హిందూస్థాన్, ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్ తదితర హిందీ సినిమాలున్నాయి. మరాఠీ సినిమాల్లో ఈయన్ని బాలగంధర్వ అని కూడా అంటారు. విక్రమ్ మరణంపై చిత్రపరిశ్రమలోని ప్రముఖులు నివాళులర్పించారు.

# చేతులెత్తి దండం పెడుతున్నా..

## దయచేసి ఆ పనులు చేయకండని రేణూ దేశాయ్ రిక్వెస్ట్



కొన్నాళ్లుగా పాకిస్తాన్ దుశ్చర్యలని భరిస్తూ వచ్చిన భారత్ ఇప్పుడు యుద్ధానికి దిగింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో 9 స్థావరాలపై దాడులు చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులని మట్టుబెట్టింది. ఆ తర్వాత పాకిస్తాన్ భారత్‌పై యుద్ధానికి దిగింది. ఉగ్రవాదులపై దాడి చేస్తే.. పాక్ ఏకంగా యుద్ధానికి కాలు దువ్వుతూ.. సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతోంది. సామాన్య పౌరుల ఇళ్లను కూడా లక్ష్యంగా చేసుకొని దురుసుగా వ్యవహరిస్తుంది. ఫైటర్ జెట్లతో డ్రోన్లతో క్షిపణులతో భారత సైనిక స్థావరాలపై దాడి చేస్తుంది. వాటన్నింటిని భారత్ తిప్పికొడుతుంది. అయితే భారత్ దూకుడికి పాక్ కాస్త తలొగ్గినట్టు కనిపిస్తుంది.అమెరికా సహా పలుదేశాల నుంచి పాక్‌పై ఒత్తిడి రావడం, భారత్‌కు ప్రపంచదేశాల మద్దతు పెరుగుతుండడంతో పాక్ కాస్త వెనకడుగు వేస్తున్నట్టు కనిపిస్తుంది. అయితే దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో సామాన్య పౌరులు కూడా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైన ఉంది. భారత సైనిక దళాల కదలికలు ఎక్కడైనా గమనిస్తే, వాటిని ఫోటోలు తీయడం లేదా వీడియోలు చిత్రీకరించడం అస్సలు చేయవద్దని, అటువంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా, మనకు తెలియకుండానే శత్రువులకు సహాయం చేసినవారమవుతామని ప్రముఖులు హెచ్చరిస్తున్నారు.గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వార్‌కి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. కొందరు వార్‌పై ఫన్నీ రీల్స్ కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో రేణూ దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు యుద్ధ పరిస్థితులు తీవ్రతరంగా ఉన్నాయి. కొంత మంది వ్యూస్ కోసం ఫన్నీ రీల్స్, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. మనం ప్రశాంతంగా నిద్రపోతున్నామంటే కారణం మన సైనికులు. వారి కుటుంబాలు, సరిహద్దుల సమీపంలో నివసించే సైనికులు, దేశంలోని అమాయక పౌరుల బాధని దయచేసి అర్థం చేసుకోండి . మన ప్రార్ధనలు ఎప్పుడు వారికి అండగా ఉంటాయి. సున్నితమైన సమయంలో ఐక్యంగా ఉండాలి. ఎక్కువ వ్యూస్, లైక్స్ కోసం అలాంటి వీడియోలు చేస్తున్నారు, అలా చేయొద్దంటూ చేతులెత్తి దండం పెట్టే ఎమోజీని షేర్ చేసింది రేణూ.

# భారత సైన్యానికి అల్లు అరవింద్ విరాళం



హైదరాబాద్‌లో 'చసింగిల్' సినిమా సక్సెస్ మీట్‌లో అల్లు అరవింద్ ఈ ప్రకటన చేశారు.అల్లు అరవింద్ మాట్లాడుతూ, "దేశం కోసం మన సైనికులు పోరాడుతుంటే, మేం ఇక్కడ వేడుకలు చేసుకోవడం సరికాదనిపించింది. వాస్తవానికి, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు తలెత్తక ముందే మా సినిమా విడుదల తేదీని ఖరారు చేశాం. తర్వాత సినిమా విడుదలను వాయిదా వేయాలా, వద్దా అనే అంశంపై కూడా చర్చించాం. అయితే, ఒక సినిమా నిర్మాణం వెనుక వందలాది మంది సాంకేతిక నిపుణులు, కార్మికుల శ్రమ ఉంటుంది. అలాగే, థియేటర్ల మీద ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తుంటాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని, ఎవరూ తప్పుగా అర్థం చేసుకోరనే నమ్మకంతోనే సినిమాను విడుదల చేశాం" అని వివరించారు. తమ నిర్మాణ సంస్థ ద్వారా ఇటీవల విడుదలైన 'చసింగిల్' చిత్రం ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత మొత్తాన్ని సైనికుల సంక్షేమానికి విరాళంగా అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# అమర వీరుడు మురళీ నాయక్ కుటుంబానికి ఆర్థిక

# సాయం ప్రకటించిన బాలయ్య



పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకలు ప్రాణాలు కోల్పోవడంతో భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీని తర్వాత పాకిస్తాన్ సైన్యం డ్రోన్లు, యుద్ధ విమానాలను మనదేశం పైకి ప్రయోగించింది.వీటిని మన సైనిక బలగాలు తిప్పికొట్టారు. జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీ నాయక్ వీరమణం చెందారు. మురళీ నాయక్ మరణంతో తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. 2022 డిసెంబర్ లో గుంటూరులో జరిగిన ఎంపిక ప్రక్రియలో అగ్నివీర్ గా ఎంపికయ్యి బోర్డర్ లో సేవలందిస్తున్నారు.మురళీ నాయక్ వీరమరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మురళి నాయక్ మృతదేహం గోరంట్ల మండలం కళ్లితాండా గ్రామానికి చేరుకున్నట్టు తెలుస్తుంది. మురళినాయక్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌తో పాటు పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. మురళీ నాయక్ మరణం చాలా బాధని కలిగించిందని బాలకృష్ణ అన్నారు. ఇక తాజాగా మురళీ నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించారు బాలకృష్ణ. తన వంతుగా ఒక నెల జీతాన్ని మురళీ నాయక్ కుటుంబానికి ఇస్తున్నట్టు ప్రకటించారు బాలయ్య.మే 12న బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి తాను ప్రకటించిన నగదు అందజేయనున్నారు. మురళికి చిన్నతనం నుండే దేశభక్తి అంటే చాలా ఎక్కువ. దీంతో.. రైల్వేలో వచ్చిన ఉద్యోగాన్ని కూడా వదులుకొని ఆర్మీలో చేరాడు. పాకిస్తాన్ తీవ్రవాదుల ఎదురుదాడిలో పోరాడి ముగ్గురు తీవ్రవాదులను మట్టుబెట్టి చివరకు తీవ్రవాదుల ఎదురు కాల్పుల్లో మురళీ నాయక్ వీరమరణం పొందారు.. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. వీరజవాను మురళీ నాయక్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339